

# నాకొక శ్రీమతి కావాలి!

డా॥ మంతెన సూర్యనారాయణరాజు

హాస్యకథలు

డా॥ మంతెన సూర్యనారాయణ రాజు





# నాకొక శ్రీమతి కావాలి

హాస్య కథలు

# NAKOKA SRIMATHI KAVALI

**Dr. Manthena Suryanarayana Raju**

© Rights Reserved

First Edition : 2014

Copies : 1000

Price : Rs. 120/-

Cover Design : BNIM

**For Copies**

**Dr. M. Suryanarayana Raju**
Divya Ruby Apts,
Plot No. 316, Flat No. 302, 3rd Floor
6th phase, K.P.H.B., Hyderabad

**Dr. Manthena**
Sri Surya Nilayam
1-4-17/5/2, Opp. Cosmo Club Road,
S.N.Puram, Bhimavaram - 534 202
West Godavari Dist, A.P.

**Vishalandra Book House**
**all Branches**

Navaodaya Book House
Hyderabad, Vijayawada

*Printed at*

**Deepthi Printers,**
Gandhi Nagar
Hyderabad-500020.
Ph : 9949703224

# శివార్పణం



# కథాక్రమం

| | |
|---|---|
| 1.భోక్తకుంకలు | 1 |
| 2.నాకొక శ్రీమతి కావాలి | 6 |
| 3.బేలు బిడిచిన బంధుబు | 11 |
| 4.గుప్త చోరులు | 16 |
| 5.పెదవీగండం | 23 |
| 6.తర్కజ్ఞాని | 30 |
| 7.ము(బొ)ద్దుగుమ్మలా! మజాకా...!? | 36 |
| 8.అద్దె భార్య అలిగితే ? | 41 |
| 9.భర్తవత్సలం | 45 |
| 10.దృష్టి | 52 |
| 11.అజ్ఞానశంకరం | 56 |
| 12.కష్టపడకే ...కాంచనా! | 61 |
| 13.ఏసుబ్బారావు జారి పోయాడు??? | 68 |
| 14.యువత తీరే వేరు | 74 |
| 15.శ్రీమతి మౌనవ్రతం | 81 |
| 16.హైటెక్ డ్రామా | 88 |
| 17.రంభతో రాంరాం! | 96 |
| 18.ఆడధనం | 102 |
| 19.వంశాంకురం | 106 |
| 20.'భూతా'ఋడు మాయమయ్యాడు | 111 |
| 21.బంగాళాఖాతంలో వాయుగండం | 116 |
| 22.ముగింపు మీరే చెప్పండి? | 122 |
| 23.మహాదేహజింబో! | 126 |
| 24.లవ్ ఇన్ పాచిపెంట | 133 |

# భోక్తకుంకలు

“పిన్నిగారూ! ఈ వారాలబ్బాయిలున్నారు చూశారూ!”వకుళ మాట పూర్తి కానేలేదు.

“ఎందుకూ ! ప్రత్యేకంగా వాళ్లని చూడాలా! రోజూ చూస్తూనే ఉన్నాంగా కొండముచ్చు వెధవలు, కోనంగి వెధవలు. చెప్పుకుంటే సిగ్గు. నిన్నటికి నిన్న ఆ . . ఆగమ్మ కాకి పీనుగ కుక్కుటేశం మా ఇంటికి మెక్కడానికి వచ్చి చచ్చాడా! పప్పు, ఆవకాయ, నెయ్యి, గడ్డ పెరుగు వేసి పెడితే కుంభం మెక్కి వెళ్ళాడు. పోనీ వెళ్ళేవాడు తిన్నగా వెళ్లాలా? మా పెద్దమ్మాయి కూతురు టెన్త్ క్లాస్ చదివే దానివైపు కన్ను కొట్టి పోయాట్ట. రాలుగాయి ముండావాడు. ఇదేమన్నా మంచి పద్ధతేనా చెప్పు. ఈ సారి రానియ్యి. వాళ్ల నాన్నతో చెప్పి తగిన శాస్తి చేయిస్తా ! నువ్వు వారాలబ్బాయిగా మా గుమ్మం ఎక్కొద్దు అని చెప్పిస్తా!” అంటూ వగరుస్తూ ఆగిపోయింది సుబ్బలక్ష్మి.

వకుళ వెంటనే “ఈ భోక్త కుంకల్ని రికమండ్ చేసి సజాతీయుల కొంపలమీదకి తిండియాత్ర చేయిస్తున్న సోమలింగాన్ని అనాలి. వాళ్ల వరస మీరు గమనించారో లేదో ! ఆ ముదుంబై చక్రధర్ అనే కుర్రాడున్నాడే ! మొన్నటికి మొన్న మా ఇంట్లో బాగా తినేసిపోతూ పెరట్లో జామచెట్టెక్కి తయారైన కాయలన్నీ పుణికేశాడు. ‘ఏవిటీ పని? నీ తాతముల్లేదో ఇక్కడున్నట్టు కాయలెందుకోశా’ వన్నా! దానికేమని జవాబిచ్చాడో తెల్సా?”

“ఏమన్నాడేవిటే పిల్లా ! కాని కూతకూశాడా?” అంది సుబ్బలక్ష్మి ప్రశ్నార్థకంగా ముఖం పెట్టి.

“తింటే లోనికి పోతుంది. అంటే గాలికిపోతుంది అని అధిక ప్రసంగం ఒకటి. అన్నట్టు పిన్నిగారూ ! మీ సపోటా చెట్టు బోలెడు కాయలు కాసిందిగా. వాణ్ణి దగ్గరకు రానీయకండి. వాడి కన్నుపడితే పళ్లన్నీ కోసి భోంచేస్తాడు.” అంది వకుళ.

లోలోపల వకుళ గురించి ‘అమ్మో ! మా సపోటా చెట్టు కాయలు దీని కళ్ళల్లో పడ్డాయా! అసలే పసిరిగుడ్లది. చెట్టు మాడి మసైపోతుంది’ అనుకుంది.

పైకి ఏదో మాట్లాడాలిగా అందుకని “అలాగేనే పిల్లా! పేనుకు పెత్తనమిస్తే బుర్రంతా గొరిగినట్టు మన మగ బడుద్ధాయిలు సవ్యమైన వాళ్ళయితే ఈ వారాలబ్బాయిలకు పిండా కూళ్ళు పెట్టడానికి రమ్మనడమెందుకు! మనల్నిలా వీధిన పడెయ్యడమెందుకు?” అంది.

'అమ్మా' అన్న పిలుపు విని "పిన్నీ ! మా వాసు స్కూలు నుంచి వచ్చినట్టున్నాడు నే వెళ్తా!" అంటూ సుబ్బలక్ష్మితో చెప్పి వకుళ అక్కణ్ణుంచి వెళ్ళిపోయింది.

నందివర్ధనమ్మ గారి చావిట్లో ఆండాళ్లు ఏవో బుక్స్ చదువుతూ, రాత రాసు కుంటోంది. తల్లీ తండ్రీ ఇద్దరూ గుడికెళ్ళారు. ఆండాళ్ళు బి.కాం. ఫస్టియర్ కో-ఎడ్యుకేషన్ కాలేజీలో చదువుతోంది. కాంబాబు గేటు తలుపు తీసికొని లోపలికొస్తూ "ఆండాళ్ళూ! మీ అమ్మగారితో రాత్రికి నేను భోజనానికి వస్తున్నానని చెప్పడానికొచ్చాను" అన్నాడు.

నందివర్ధిని, ఆమె భర్త శేషయ్య ఇద్దరూ ఇంట్లో వున్న అలికిడి లేదు. ఆండాళ్ళు "కావుడూ ! నాకీ కామర్సు లెక్క ఒకసారి చెప్పవూ! అమ్మా నాన్న గుడికెళ్ళారులే ఫరవాలేదు" అంటూ గారాలు పోయింది.

'సరే ఆ పెన్నూ, నోట్‌బుక్కు ఇలా ఇమ్మ'ని తీసుకున్నాడు కావుడు. ఆ లెక్క చక్కగా చేసి ఆండాళ్ళుకు అర్థమయ్యేలా వివరించి చెప్పాడు. అతగాడు తనకు అది చెప్తున్నంతసేపూ ఆండాళ్ళు కావుడినే కన్నార్పకుండా చూస్తూ ఉండిపోయింది.లెక్క బాగా అర్థమయ్యిందని వెళ్తూ 'ఉండు' అని లోపల్నుంచి పళ్ళెం నిండా పులిహోర, చక్రపొంగలి తెచ్చి పెట్టి తినమని నిర్బంధించింది.కాంబాబు ఆండాళ్ళు తెచ్చింది తిని గ్లాసు ఎత్తి నీళ్ళు తాగాకా 'బ్రేవ్' మంటూ త్రేన్చాడు.

లేస్తూ "ఆండాళ్ళూ నేనింక ఈ పూటకు రాత్రి భోజనానికి రాను. నువ్వు పెట్టిన వీటితో కడుపు నిండిపోయింది.ఏమైనా నీది పెద్ద చెయ్యే" నంటూ ఓ కాంప్లిమెంటు ఇచ్చాడు.

కాలి బొటన వేలితో నేలమీద రాస్తూ ఓణీ కొంగు పట్టుకుని ఓర చూపు చూస్తూ "థ్యాంక్స్ కావుడూ! నువ్వంటే నాకు చచ్చేంత ఇష్టం" అంది. ఆమెను ఏడిపించడానికి అన్నట్టు కాంబాబు "అమ్మో మీ నాన్న"అన్నాడు. ఇంట్లోకి పరిగెట్టుకెళ్ళింది. అది అబద్ధం, తనని ఆట పట్టించడానికి అలా అన్నాడని ఆండాళ్ళు "నిన్ను" అంటూ కొట్టినంత పని చేసింది.

"నీ ప్రేమ ఎటువంటిదో టెస్ట్ చెయ్యాలని జస్ట్ చిన్న టెస్ట్ పెట్టా" అన్నాడు తేలిగ్గా నవ్వేస్తూ.

"నువ్వు చాలా తెలివైన కుర్రాడివని మా నాన్న అమ్మతో అంటుంటారు'.' అంది.

"నిజ్జంగా?" అంటూ కాలర్ ఎగరేశాడు కావుడు.

"అన్నట్టు ఇక్కడ ఎక్కువసేపు ఉండకూడదు. ఉంటే అమ్మలక్కలు మనిద్దరికీ ఏదో అంటగట్టి ఆడిపోసుకుంటారు. రేపు గురువారం షిరిడీ బాబా ఆలయానికి రా. నేనూ ఆరుగంట లప్పుడు అక్కడికొస్తా !" అంటూ ఆమె జవాబుకైనా ఎదురుచూడకుండా వీధిలోకి వెళ్ళిపోయాడు.

జె.పి. రోడ్డు సెంటర్లో వారాలు చేసుకుని చదువుకునే పేద విద్యార్థులు ఆదివారా లప్పుడు సమావేశమౌతుంటారు. కాంబాబు, చక్రధర్, కుక్కుటేశం కొత్తగా వాళ్ళుండే సత్రవ గదిలోకి వచ్చి చేరిన పిల్లికళ్ళ మాణిక్యావధాని ఆ రోజు ఒక చోట గుమిగూడారు. ఆవధానిని అంతా అతి తెలివిని ప్రదర్శిస్తాడని 'లౌక్యావధాని' అని పిలుస్తుంటారు.

కాంబాబు సిగరెట్ ముట్టించి చూపుడువేలు, మధ్యవేలుతో దాన్ని నొక్కి దమ్ము చెల్లగా దమ్ము ఊదేస్తున్నాడు. ఆ పొగ మింగుతూ ఆగలేనన్నట్లు చక్రధర్ "గురూ! నాకో సిగరెట్ వుంటే ధర్మం చేసుకోవూ! నిన్ననగా కాల్చా ! సిగరెట్ కాల్చక ఈ రోజు పళ్ళు ఒకటే పీకేస్తున్నాయి"అంటూ దేబిరించాడు.

"ఏదో అత్త అడుక్కుంటూంటే అల్లుడు మనుగుడుపుకొచ్చినట్టు, నేనే గతిలేక దీన్ని ఎక్కడో ముష్టెత్తా! అంతగా ఆగలేకపోతే ఓ దమ్ము లాగు" అంటూ కాలుస్తున్న సిగరెట్ చక్రధర్‌కిచ్చాడు. చక్రధర్ రెండు దమ్ములు కొట్టి కాంబాబుకి సిగరెట్ పీక అందించాడు. ఆవధాని "గురువులూ మనందరికీ ఫుడ్ ప్రాబ్లం తీరుతోంది గాని ఆబాధ తీరట్లే." అంటూ ఏదో అనబోయి అర్ధాంతరంగా ఆగిపోయాడు. కావుడు సిగరెట్ పొగ చేత్తో నెట్టి పీక దూరంగా విసిరేశాడు. ఎదురుగా సైకిల్ మీద వస్తున్న వాళ్ళుండే సత్రవ గుమాస్తా గుర్నాథం దర్శన మిచ్చాడు. నలుగురూ సైలెంట్టైపోయారు.

చక్రధర్ నెమ్మదిగా "అవధానీ ! అవాకులూ చవాకులూ వాగకు. ఎక్కువగా వాగితే ఉన్న నీడ కాస్తా పోతుంది" అన్నాడు.

అంతే నెమ్మదిగా లౌక్యావధాని "గురువా! నా దగ్గర కాదు నీ సన్నాయి నొక్కులు. నువ్వు ఏం చేస్తున్నావో ఎక్కడెలా వ్యవహారాలు అంజనితో నడుపుతున్నావో అన్నీ నాకు తెలుసు" అనేటప్పటికి చక్రధర్ సైలెంట్ అయిపోయాడు.

అంతా కూడబలుక్కున్నట్లు "నమస్కారం సార్! అన్నారు.

గుర్నాథం సైకిల్ దిగి వాళ్ళ దగ్గరకొస్తూ "ఏవిటోయ్ ఇక్కడ గూడు పుఠాణీ! కూసే గాడిదొచ్చి మేసే గాడిదను చెడగొట్టిందని. అవధానీ! ! నువ్వూ వీళ్ళతో జేరి పాడవుతున్నావల్లే వుంది. వెళ్లి బుద్ధిగా చదువుకోక నీకూ ఈ మధ్య పెత్తనాలెక్కువయ్యాయి" అన్నాడు. ఎక్కడి వాళ్ళక్కడకు జారుకున్నారు.

✦✦✦

కాంబాబు నిద్ర పట్టక రాత్రి పదకొండింటికి రూములో లైటు వేసి షర్ట్ జేబులోంచి సిగరెట్ తీసి వెలిగించాడు. అటూ ఇటూ కాలు కాలిన పిల్లిలా అనీజీగా తిరగసాగాడు. దోమలు కుట్టినట్టున్నాయి కుక్కుటేశం ఆవులిస్తూ లేచాడు. కూజాలోని నీళ్ళు గ్లాసులోకి వంపుకుని తాగాడు. చిరాకుపడుతూ "గురూ ఆ లైట్ తియ్. దోమలు దొబ్బేస్తు న్నాయి!" అన్నాడు. అప్పుడే సత్రవ గుమాస్తా గుర్నాథం నగర సంచారం ముగించి వచ్చినట్టున్నాడు.

"రాజేశ్వరీ!" అంటూ పెళ్ళాన్ని పేరుపెట్టి పిల్చాడు. ఎప్పుడూ 'ఒసేయ్ ! ఏమోయ్' అనేవాడు పేరు పెట్టి పిలవడం విడ్డూరంగానే ఉంది. ధుమధుమలాడిపోతూ "ఒసేయ్ ఆ లౌక్యావధానిగాడు నీకు వంట వండిపెట్టడంలో సాయపడుతున్నాడనుకున్నాను గాని, మన పంకజానికి లైన్ వేస్తున్నాడనుకోలేదే!హవ్వ! సాటివాళ్ళు నిలదీస్తే నా తలకొట్టేసినంత పనయ్యింది. వాడు రూములోగాని ఉన్నాడా?" అని అడిగాడు.

రాజేశ్వరి "నెమ్మదిగా మాట్లాడండి. అరుస్తారే చెవికోసిన మేకలా! ఆ కుర్రాడు లేడు. వారం రోజుల దాకా రాడట. స్వగ్రామం పోయాడు" అంది.

గురునాథం కూతురు పంకజం ఇదే అదననుకుందో ఏమో అక్కడికి వచ్చింది. "మమ్మీ! అవధాని నన్ను వదిలి ఒక్క నిమిషం కూడా బ్రతకలేడు" అంది.

నిప్పుల మీద వేసిన ఉప్పుకల్లులా గుర్నాథం చిటపటలాడిపోతూ "ఆ మాట అనడానికి నీకు సిగ్గు లేదేవిటే !నువ్వు వాణ్ణి ప్రేమించే ముందు వాడి వెనక ఎంత ఆస్తి ఉందో చూడక్కర్లే!! రేపు నువ్వు వాణ్ణి పెళ్ళాడితే నిన్ను వాడేం పెట్టి పోషించగలడు? ఎక్కడైనా పెళ్ళి జరిగినా, వాడూ, వాళ్ళ నాన్న భుజాన చట్రాలు, గరిటలు పట్టుకుని వంటలకు పోతుంటారు" అన్నాడు.

తండ్రి కన్నా తానేం తక్కువ తిన్లేదన్నట్టు పంకజం "నేనెందుకు సిగ్గుపడాలి. నువ్వు మా అమ్మను బలవంతంగా లేపుకెళ్ళి రిజిస్ట్రారాఫీసులో పెళ్ళి చేసుకోలేదా! ఆ రోజున నీకు వెనకా ముందు ఏముంది? నువ్వు సత్రవ గుమాస్తాగా అమ్మను పోషించగా లేనిది అతగాడు వంటలు చేసైనా నన్ను సాకుతాడనే నమ్మకముంది. ప్రేమకు అంతస్తులు అడ్డురావు నాన్నా! తొలిచూపులోనే అవధానిని నేను భర్తగా కోరుకున్నాను" అంది.

గుమాస్తా గురునాథం కూతురు పంకజం అంత తెగువతో తండ్రితో మాట్లాడ్డం కాంబాబుకు ఆశ్చర్యం కలిగించింది. సిగరెట్ నిప్పుపీక చివరి కొచ్చి అతని వేలు చురుక్కుమంది. వెంటనే దానిని ఆర్పి దూరంగా కిటికీలోంచి విసిరేశాడు.

"అమ్మ లౌక్యావధానీ ! సత్రవ గుమాస్తా కూతుర్ని మొత్తానికి వలలో వేసుకున్నావన్న మాట. వంటల్లో నీకు ఒక ఎడిషనల్ హేండ్ దొరికేసిందప్పుడే!"

చివరిమాట పైకే అనేశాడు కావుడు. కుక్కుటేశం అందుకుని "వాడెంతకైనా తగినవాడే గురూ! వీళ్ళద్దరూ రోజూ గురునాథంగారింట్లో ఆయన బైటికెళ్ళినప్పుడు ఒకటే ఇక ఇకలు పకపకలు. నేనెన్నోసార్లు వాళ్ళని గమనించాను. అసలు పంకజమే పెద్ద ముదురనుకునేవాణ్ణి. వీడు...అదే మన అవధానిగాడు గుండెలు తీసిన బంటు. కథ క్లైమాక్స్‌కొచ్చేసింది నీకు తెలీదుగాని" అన్నాడు. సాలోచనగా కాంబాబు "అమ్మ వీడసాధ్యం కూల. ఎంతకైనా తగినవాడే లౌక్యం. నాకు తెలీకడుగుతా కుక్కుటం! పంకజానికి ఏ గర్భమైనా వస్తుందేమోనని సైలెంటుగా వీడు జారుకుని ఉంటాడంటావా?" అని అమాయకంగా ప్రశ్నించాడు.

"ఏవిటో నీ పిచ్చిగాని, ఇప్పుడు జరిగింది అదే ! పైగా వంటలాడికి ఓఇల్లేవిటి ? ప్రేమకోసం ఓసత్రవ గుమాస్తా కూతురేవిటి? దేశపు రాజకుమార్తె అయినా ఒకటే !" అన్నాడు.

"నెమ్మది కుక్కుటేశం. గట్టిగా అనకు. వింటే గుర్నాథం మనల్ని తక్షణం ఖాళీ చేయించేస్తాడు" అన్నాడు కావుడు.

✦✦✦

ఇంట్లో తండ్రితో గొడవపడ్డ పదిరోజుల తర్వాత పంకజం అవధాని వాళ్ళ ఊరు వెళ్ళే రైలు ఎక్కేసింది. తెల్లవారి గుర్నాథం భార్య రాజేశ్వరి ఇల్లు ఊడుస్తూంటే కూతురి దస్తూరీతో ఉన్న ఒక ఉత్తరం టీపాయ్ మీద దొరికింది. పరిగెట్టుకెళ్ళి దాన్ని భర్తకిచ్చింది. అది చదివిన గుర్నాథం నెత్తీ నోరూ బాదుకున్నాడు. రాజేశ్వరి మాత్రం "పోయిందెలాగూ పోయింది. డబ్బులైపోతే అదే వస్తుంది లేవయ్యా" అంటూ భర్తకు ధైర్యం చెప్పింది.

✦✦✦

తమ ఇంటిదగ్గర భోజనం చేసి వెళుతున్న కాంబాబు సిగరెట్లుకాల్చడం ఆండాళ్ చూసింది. అందుకే లాలనగా "డార్లింగ్ నా కోసం నువ్వు స్మోకింగ్ మానేయ్ ప్లీజ్ అది మానేస్తే నేను నిన్ను పెళ్ళాడతా"అని చెప్పింది. "చూద్దాంలే" అన్నాడు కాముడు.

అంతక్రితం రోజే ఎవర్నో ఆండాళ్లు "స్మోకింగ్ మాన్పించాలంటే ఏం చెయ్యాలని" అడిగింది. ఆవలి వ్యక్తి "ఏం లేదు అతగాడి తలకేదైనా బలమైన గాయం తగిలితే ఆటోమేటిక్‌గా ఆ అలవాటు పోతుందని" చిట్కా చెప్పింది.

కాంబాబు సిగరెట్ వెలిగించాడు. మెట్లు దిగుతూ వుండగా వెనకే ఇంట్లోంచి అప్పడాల కర్ర వేగంగా తెచ్చి కావుడి నెత్తిమీద ఆండాళ్ళు ఒక్కటి కొట్టింది. వెంటనే అతగాడు ఒక కేక పెట్టి నేల మీద పడిపోయాడు. నందివర్ధిని, ఆమె భర్త శేషయ్య పరుగు పరుగున వచ్చి

కూతుర్ని బాగా తిట్టిపోశారు. ఆటోని పిల్చి ఆస్పత్రికి తీస్కెళ్ళారు.

ఐ.సి.యు.లో ఉంచాల్సి వచ్చింది. అతగాడు తిరిగి బాగా కోలుకోవడానికి సుమారు రెండు నెలలు పట్టింది. డిగ్రీ ఫైనల్ ఇయర్ ఎలాగైతేనే అతి కష్టం మీద చదివి సెకండ్ క్లాసులో పాస్ అయ్యాడు. సుబ్బలక్ష్మిగారే నందివర్ధనమ్మకు ఈ సలహా ఇచ్చిందని ఆండాళ్ళు చెబితే తెలిసి తిట్టిపోసింది. నీ సలహా పుణ్యమా అని పదిహేనువేలు మాకు క్షవరం అయ్యాయని మెటికలు విరిచింది నందివర్ధనం.

కాంబాబుకి వెంటనే ఉద్యోగం దొరికింది. ఆండాళ్ళనిచ్చి పెళ్ళి జరిపించారు ఆమె తల్లిదండ్రులు. ఇల్లరికపుటల్లుడై కావుడు ఆండాళ్ళు కోర్కె తీర్చాడు.

సోమలింగం దారమ్మటే వెళ్తుంటే సుబ్బలక్ష్మి పిల్చింది. "మహానుభావా! నువ్వు మాకు ఓ కుక్కుటేశం అనే భోక్తకుంకను అప్పజెప్పావు. వాడు నిన్న మా పెద్దమ్మాయి కూతురు టెన్త్ పరీక్షలు పూర్తై సిన్మా చూసి వస్తుంటే దాని చెయ్యి పట్టుకున్నాట్ట" అంది.

అప్పుడే సుబ్బలక్ష్మి మనవరాలు అక్కడికొచ్చింది. "అదేంటమ్మాయ్ ! చాచి ఒక్కటి కొట్టలేకపోయావ్" అన్నాడు సోమలింగం. ఆ పిల్ల సిగ్గు మొగ్గలేయగా "పొండి అంకుల్! కుక్కుటేశం అంటే నాకు భలే ఇష్టం" అని చెప్పి పారిపోయింది.

"సరిపాయె పాణిగ్రహణం ఎలాగూ జరిగిపోయిందని మీరే చెబుతున్నారుగా! వాడంటే దానికంత ఇదుంటే పెళ్ళి చెయ్యకుండా నాకు కంప్లైంటు చెయ్యడమెందుకు?" అన్నాడు సోమలింగం తన దారిన తాను పోతూ.

సత్రవ గుమాస్తా గుర్నాథం వీధిలో వస్తుండగా, అతని కూతురు పంకజం, మాణిక్యా వధాని పెళ్ళిబట్టలతో రిక్షా దిగే సీన్ కళ్ళబడింది. తెలుసున్న ముత్తైదువలకి దంపతులిద్దరూ పాద నమస్కారాలు పెడుతున్నారు. వాళ్ళు ఆశీర్వదించి తృణమో ఫణమో ఇస్తే తీసుకుంటు న్నారు. రాజేశ్వరి కూతుర్ని, అల్లుణ్ణి చూసి మురిసిపోయి ఆశీర్వదించి తన మెళ్ళో చంద్రహారం గొలుసుతీసి పంకజం మెళ్ళోవేసింది.నాలుగు కాలాలపాటు పిల్లా పాపలతో వర్ధిల్లండి అంది.

లౌక్యావధాని గుర్నాథాన్ని సమీపించి "మావయ్యా, నాకు ఇంజనీరింగ్ కాలేజ్ హాస్టల్‌లో మేల్ కుక్‌గా ఉద్యోగం దొరికింది" అంటూ ఆనందంగా చెప్పాడు.

అదే సమయంలో చక్రధర్ తన గర్ల్ ఫ్రెండ్ అంజనితో అక్కడికొస్తూ "అంకుల్ మా పెళ్ళికి అంజని వాళ్ళ నాన్న ఒప్పుకున్నాడు. తన ఫర్మ్‌లో ఎక్కౌంటెంట్‌గా ఉద్యోగం ఇచ్చాడు" అని తన ఉడ్‌బీతో గుర్నాథం కాళ్ళమీద పడ్డాడు.

గుర్నాథం, రాజేశ్వరి వాళ్ళని దీవిస్తూ "మొత్తానికి మా సత్రవలో వున్న వారాలబ్బాయి లందరూ సంసారులవుతున్నారన్నమాట" అన్నాడు. అప్పుడే సోమలింగం కూడా తన పని చూసుకుని అక్కడికొచ్చాడు. చక్రధర్-అంజని, అవధాని-పంకజం జంటలు సోమలింగం కాళ్ళకు నమస్కరించారు.

"బావుందర్రా సంసార కుంకలౌతున్నందుకు" అన్నాడు.

అంతా నవ్వులే నవ్వులు పువ్వులై విరిసాయి.

✦ ✦ ✦

**(ఆంధ్రప్రదేశ్, డిసెంబర్ 2007)**

# నాకొక శ్రీమతి కావాలి

"ఏవండోయ్ లంబోదరమూర్తిగారూ! మీరు అందరిలాగా కట్నం కావాలి? లాంఛనాలు జరిపించాలి! అడిగినవన్నీ జరిపించాలంటే పెళ్ళవ్వడం కష్టమే సుమండీ!"అంది మేరేజ్ బ్యూరోలో పనిచేసే హంసవేణి.

మళ్లీ ఆవిడే అంది.

"ఎందుకంటే అందరిలా మీ వయస్సు బాగా తక్కువేం కాదు. పైగా మీ భారీ శరీరాన్ని చూసిన ఏ పిల్ల తల్లిదండ్రులైనా ఇద్దరి బిడ్డల తండ్రిలాగున్నాడంటున్నారు..నేను మీ గురించి వకాల్తా తీసుకుని ఆయన నియమ నిష్ఠాగరిష్ఠుడని, నిత్య దైవచింతనా పరుడని చెబుతూంటే ఆ ముక్కలు నమ్ముతున్నారు. కాని మీ ఉద్యోగం వుంది చూశారూ!"

ఆమాటకి లంబోదరమూర్తి నిరుత్సాహపడ్డాడు.

"అది పర్మినెంటు కానందుకు ఆడపిల్లలు, వాళ్ళ తల్లిదండ్రులు పిల్లాడికి స్థిరమైన ఉద్యోగం లేదని...చూడ్డానికి మోటుగా వున్నాడనీ పెదవి విరిచి పారిపోతున్నారంటే నమ్మండి. నేను చెప్పాల్సింది చెప్పాను. ఆ తర్వాత మీ ఇష్టం" అనేసింది హంసవేణి.

"మిమ్మల్ని నమ్ముకుని ఏదైనా పాజిటివ్ న్యూస్ చెబుతారని మా ఊర్నుంచి బయల్దేరొచ్చాను. ఇప్పటికి బ్రోకర్లను నమ్ముకుని పది వేలు తగలేసా! అంతేనా? మీ మ్యారేజ్‌లింక్స్‌కి ఐదువేలు ఫీజుకూడా కట్టి పదినెలలైంది."

"అయితే ఏమిటి?"

"నాదగ్గర క్యాష్ కట్టించుకున్న ఆ కోమలి ఇదిగో పిల్లవుందీ అదిగో అక్కడ అమ్మాయుందీ అనడమే తప్ప ఒక్కసారీ నాకు ఏ పిల్లనూ చూపించిన పాపాన పోలేదు. ఏమిటండీ ఈ దొంగ మాటల భాగోతం? పెళ్ళి కుదురుస్తానంటే కుదురుస్తానని, లేకుంటే మా వల్లకాదని ఏదోటి తేల్చి చెప్పాలి"

హంసవేణి ఏదో చెప్పబోయింది.

"ఎప్పుడడిగినా మీ రమామణి కూడా ఇదిగో అదిగో వారం తిరక్కుండా మీకు పెళ్ళిచూపులు ఏర్పాటు చేయించే పూచీ నాదనడమే తప్ప ఈ జన్మకి ఆమె చూసేదీ లేదు, నే పెళ్ళి చేసుకునేదీ లేనట్టుంది. నాకు తిక్కలేస్తే ఆ కోమలినో, లేక మీ సంస్థ యాజమనురాలు రమామణిగారి మెళ్ళోనో తాళి కట్టి పెళ్ళాడేస్తా! ఆ..." అన్నాడు.

నవ్వుతో బాటు సిగ్గుపడిపోయింది హంసవేణి.

"మూర్తిగారూ! మీరంత పనిచేసి నవ్వుల పాలుగావడం నాకిష్టంలేదు. ఒకవేళ మా యజమానురాలు రమామణిగార్ని చేసుకోవాలన్నా వీలుపడదు. ఎందుకంటే ఆమెకు ఇద్దరు పిల్లలు. మగపిల్లవాడు పెద్దాడు. వాడి వయస్సు పద్ధెనిమిదేళ్ళు. కూతురు కాస్త లేటుగా పుట్టడం వల్ల ఆ పిల్లకి ఎనిమిదేళ్ళు. పైగా రమామణిగార్ని మీరు పెళ్లాడతానని అన్నట్లు తెలిస్తే... వాళ్ళాయన అసలే మిలట్రీ వాడు. గన్ తీసుకు మరీ వస్తాడు. ఇక క్యాషియర్ కోమలిగారి భర్త...స్కూలు టీచర్. వాళ్ళిద్దరికీ రెండేళ్ళ  కొడుకున్నాడు. అందుకని మీరు ఎలాగూ ఇప్పటిదాకా ఆగారు. నా మాట విని ఇంకొద్ది కాలం ఓపిక పట్టండి" అంది.

హంసవేణి మాటలు రుచించక భృకుటి ముడేసాడు లంబోదరమూర్తి.

"నాకు మీరింక ఏం చెప్పకండి మేడమ్! నాక్కోపమొస్తే పసుపుకొమ్ము తాడుకు కట్టి మీ మెళ్ళో మూడుముళ్ళు వేసి మీకు రెడీమేడ్ మొగుణ్ణైపోతా! ఆ!"

"సారీ! మిమ్మల్ని డిజప్పాయింట్ చేస్తున్నాను. ఎందుకంటే నాకు మేనరికం పెళ్ళి నిశ్చయించి మా దొడ్డమ్మ బకెట్ తన్నేసింది. అందుకని మీరు ఎడ్వాన్సైపోయి నా ఉద్యోగానికీ, బంధుత్వానికి దయచేసి ప్రతిబంధకం కాకండి. ప్లీజ్" అంది.

"తలమీద ఎకరంమేర బట్టబుర్ర వచ్చేసింది అప్పుడే! తెలవెంట్రుకలు అక్కడక్కాడా వెండితీగల్లా నెరిసి అద్దంలో చూసుకున్నప్పుడల్లా అవి నన్ను వెక్కిరిస్తున్నాయ్! అయినా అందరి పెళ్ళికూతుళ్ళకూ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లే కావాలట. వెధవ గొంతెమ్మకోర్కెలు కాకపోతే! మాలాంటి పంతుళ్ళు, గుమాస్తాలు, డిప్లమో హోల్డర్స్, ఎక్కౌం టెంట్స్ ఇంకా చిన్నాచితకా ఉద్యోగస్తులు వాళ్ళ కళ్ళకి ఆనరా! వీటికి తోడు ప్రతి అమ్మాయి ఈ మధ్య మగవాణ్ణి పట్టుకుని మీకు వంటా వార్పూ వచ్చా అని అడగడం ఒక ఫేషనైపోయింది."

"ఏంచేస్తామండీ?"

"అంతేనా! నీకు ఐదంకెల జీతం వస్తోందా! అని డైరెక్టుగా అడిగేస్తున్నారు. ఇది చాలా చాలా అన్యాయం, అక్రమం, దయ చేసి మిమ్మల్ని వేడుకుంటున్నాను. మీరైనా నన్నర్థం చేసుకుని అయినింటి అమ్మాయిని చూసి పెట్టండి. ఆస్తి అంతస్థు లేకున్నా ఇబ్బంది లేదు. చక్కని చుక్కే కానక్కర్లేదు. గుణవంతురాలు, సంసారపక్షమైన అందముంటే చాలు. ఈ ఉపకారం చేసి పుణ్యం కట్టుకోండి. మరి నే వెళ్ళొస్తాను. ఆదివారం మాకు సెలవు. అప్పుడు తిరిగి మిమ్మల్ని కలుస్తాను"

విచారవదనంతో అక్కణ్ణుంచి వెళ్ళిపోయాడు లంబోదరమూర్తి.

✦ ✦ ✦

అంబికా క్యాటీన్‌లో విలాసరావు, లంబోదరమూర్తి ఇద్దరూ కబుర్లాడుకుంటూ టీ చప్పరిస్తున్నారు.

విలాసరావు నోరు కాస్త పెద్దది. అదే పనిగా ఎప్పుడూ దేవుళ్ళను, బాబాలను తిడుతుంటాడు. అందుకు కారణం అతని భార్య ఎదురింట్లో అద్దెకుండే ఏకాంబరంతో లేచిపోయింది.

ఒకడివి ఆడదాని చాంచల్యం మీద విరక్తితో అనే ప్రేలాపనలు...

మరోడివి ఆడదాని తోడుకోసం పెళ్ళి అనే మూడుముళ్ళ బంధంకోసం అంగలార్చేవి.

విలాస రావు భార్య అఘాయిత్యాన్ని తల్చుకుని తనదైన ధోరణిలో అన్నాడు.

"నువ్వేన్ని చెప్పు మూర్తీ! నాకు మాత్రం అసలు మహిళా జెండర్ మీదే ద్వేషం కలుగుతుందంటే నమ్ము"

టేబుల్మీద ఖాళీ కప్పు ముందుకు గెంటుతూ చాలా విచారంగా అన్నాడు మూర్తి.

"అసలు దేవుడి మీదే నమ్మకం పోతోందిరా!... నువ్వు పెళ్ళి చేసుకుని సుఖం లేక అఘోరిస్తున్నావు... నేను అసలు పెళ్ళేకాక ముదిరిన బెండకాయలాగై బ్రహ్మచర్యం పేరుతో ఏ సుఖంలేక దిగులు పడుతున్నాను. అందుకే నా సమస్య పరిష్కారం కోసం ఓ మంచి సిద్ధాంతి వద్దకు వెళ్ళాలని అనుకుంటున్నాను. ఏమంటావ్?"

"మంచిది. ప్రయత్నించి చూడు!"

ఇద్దరూ లేచి బయటకు వచ్చారు బిల్లు కట్టి.

✦ ✦ ✦

జాతకరత్న అనంతరాం దగ్గరకు జాతకం తీసుకుని లంబోదరమూర్తి వెళ్ళాడు. అప్పటికే వెయిటింగ్లో ఎంతోమంది పడిగాపులు పడుతున్నారు.

ఏభైయ్యో నెంబర్ టోకెన్ కుర్రాడు ఇచ్చి వెళ్ళాడు.

ఇదెక్కడి ప్రారబ్ధం, హాస్పిటల్లో పేషెంట్స్కిచ్చినట్లు, ఇ–సేవాలో కస్టమర్లకి సీరియల్ నెంబరిచ్చినట్లు అనుకుని కుర్రాడిని దగ్గరకు రమ్మని పిల్చాడు.

"ఇదెప్పట్నుంచి? ఎందుకు పెట్టినట్లు" అని అడిగాడు.

"ఏమో సార్! మా సార్కి డిమాండ్ పెరిగి, ఈ సిస్టమ్ పెట్టి ఆరునెలలు కావస్తోంది. అందుకని మీకేమైనా పనుంటే వెళ్ళి అది చూసుకుని ఓ గంటలో తిరిగిరండి" అన్నాడు.

వంటకుక్కర్ పాడైతే అది బాగుచేయించుకుని సరిగ్గా గంటకి లంబోదరమూర్తి అనంతరాం ఇంటికి చక్కా వచ్చాడు.

కుర్రాడు వినయంగా 'రండి సార్! నెక్స్ట్ మీరే వెళ్ళండి" అన్నాడు.

మరొకర్ని పంపమన్నట్లు వెంటనే కాలింగ్ బెల్ మ్రోగింది.

"మీరెళ్లండి" అన్నాడా బుడతడు.

ఆలస్యం చెయ్యకుండా అతని గదిలో ప్రవేశించి నమస్కరించాడు మూర్తి.

ప్రతి నమస్కారం చెయ్యలేదుగాని, అనంతరాం సర్వజ్ఞుడిలా ఓ చిరునవ్వు నవ్వాడు.

దగ్గరకు రాగానే లంబోదరమూర్తిని కూర్చోమని సైగచేసి అతను ఇచ్చిన జాతక చక్రం పేపర్ చూడసాగాడు.

తర్వాత చూడ్డం ఆపి ఒక్కసారి కళ్ళు మూసుకున్నాడు.

తనలో తానే ఏదో గొణుక్కున్నాడు.

"చెప్పు నీ వ్యవహారం. నా దగ్గరకు ఎందుకొచ్చినట్లు?" అడిగాడు.

లంబోదరమూర్తి వీడితో వ్యవహారం ఎలా మొదలుపెడితే బాగుంటుంది అని రిహార్సల్‌వేసి మొదలుపెట్టాలనుకుని నిర్ణయించుకున్నాడు.

నిజానికి అనంతరాం శక్తిసామర్థ్యాలు ఏపాటివో పరీక్షించాలని కోరికగా వుంది. అందుకని ముందు కాస్తంత దగ్గాడు.

"అనంతరాంగారూ! నాకు పిల్లలు పుట్టే అవకాశం వుందా! వుంటే ఎన్నో ఏడు పుట్టొచ్చు?" అంటూ అడిగాడు.

అతగాడు మాత్రం తక్కువ తిన్నాడా!

వెంటనే "బాగుందయ్యా నీ అతితెలివి. నన్నే బురిడీ కొట్టించాలనా! త్రికాలజ్ఞుణ్ణి. అసలు నీకు పెళ్ళే కానప్పుడు...పిల్లలప్పుడే ఎలా పుడతారు? ఒకవేళ పుట్టినా ఆ సంతానానికి అక్రమ సంతానం అని చెప్పాల్సి వుంటుంది. నే చెప్పే రెండుముక్కలూ బాగా మనసుకి పట్టించుకుని విను. నువ్వేమో ఎప్పుడూ ఈస్ట్‌మన్ కలర్ కలలు కంటుంటావు. నీ గ్రహచారం అందుకు విరుద్ధంగా వుంటుంది" అంటూ ఆగాడు.

లంబోదరమూర్తి "అర్థం కాలేదు" అన్నాడు.

"అయితే విడమర్చి చెబుతాను విను. నువ్వు ప్రపంచసుందరి ఐశ్వర్యారాయ్‌లాంటి ఆమెను పెళ్ళాడాలని అనుకుంటావు. కనీసం కల్పనారాయ్‌లాంటి బొద్దుగుమ్మడికాయ కూడా నిన్ను పెళ్ళాడటానికి ముందుకు రావట్లేదు. యామ్ ఐ కరెక్ట్?" అని అడిగాడు.

మూర్తి తలవంచుకున్నాడు.

వచ్చిన పనిని సానుకూలం చేసుకోవాలని 116 రూపాయలు అతనికి దక్షిణగా సమర్పించుకున్నాడు.

అనంతరాం ఆ సొమ్మును లాల్చీజేబులోకి జారవిడుస్తూ అన్నాడు.

"నేనో మంత్రం వ్రాసిస్తా! అది రోజూ రెండుమూడు గంటలు జపించు. అలా ఓ నలభై అయిదురోజులు చేస్తే ఫలితం కనిపించవచ్చు. అదీగాక కుజ గ్రహానికి శాంతి చేయించు. వీలుంటే పుష్య రాగం ఉంగరం" అన్నాక మిన్నకుండిపోయాడు.

"నాపెండ్లి కరెక్టుగా ఎప్పుడౌతుందో చెప్పలేరా?"

కూర్చున్నచోటునుండి లేస్తూ మూర్తి ప్రశ్నించాడు.

"నాయనా! నేను గణితం వేసో నా ఉపాసన ద్వారానో భవిష్యత్తు చెబుతుంటాను. అంతే గాని సృష్టికి ప్రతిసృష్టి చేయగల విశ్వామిత్రుణ్ణి మాత్రం కాదు. నీ రాత తారుమారు చేయగల చతుర్ముఖ బ్రహ్మదేవుణ్ణీ కాను. మరి నాకు భోజన సమయమయ్యింది"

లోనికి వెళ్ళిపోయాడు అనంతరాం.

లంబోదరమూర్తి తనలో తాను 'ఏడ్చినట్టుంది వీడి జ్యోతిషపాండిత్యం!' అనుకుంటూ ఇంటిముఖం పట్టాడు.

దారిలో మనవాళ్ళయ్య అతనిచేయి పట్టి ఆపాడు.

"లోగడ తమరికి రెండు పెళ్ళిసంబంధాలు చూపించాను. అదే అంబాజీపేట అమ్మాయి నల్లగా వుందని, మరో ఉద్యోగం చేసే అమ్మాయికి కాస్త నత్తి అని తెలిసి చేసుకోను పొమ్మన్నారు.

End of Preview.

Rest of the book can be read @

http://kinige.com/book/Nakoka+Srimathi+Kavali

* * *